క్లుప్తంగా

ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ డీవీ

ఇల్లెందు: పట్టణంలోని 24 ఏరియా సింగరేణి రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో ఎస్‌ఎఫ్‌సీ ఉమ్మడి ఖమ్మం జిల్లా చాంపియన్ షిప్ ట్రోఫీ 2024 టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కౌన్సిలర్లు రవీందర్, అంకెపాక నవీన్, కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్, ఏజీపీ సుధాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న డీఈఓ వెంకటేశ్వరాచారి

టేకులపల్లి: టేకులపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్లను డీఈఓ ఎం.వెంకటేశ్వరచారి ఆవిష్కరించారు. ఆలయం సమీపంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మాట్లాడుతూ... విశ్వబ్రాహ్మణులు ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాసాచారి, తాడోజు భిక్షమయ్య, గజ్జల రామశేఖర్, నోముల భాస్కర్, వీరబ్రహ్మచారి, జనార్దన చారి, అన్నారపు వెంకటేశ్వర్లు, కటుకోజ్వాల సురేష్ కుమార్, ఉరిమెళ్ల యాదాచారి, వజ్రాల పరిపూర్ణ చారి, చిలకమర్రి రామకృష్ణ, చంద్రగిరి రాధాకృష్ణ, చిలకమర్రి రాంబ్రహ్మచారి ఆకారపు స్వప్న, బాబు, హయగ్రీవ చారి, ఉపేంద్ర చారి, బౌరోజు భిక్షమయ్య, పంతంగి శ్రీను, గుంతోజు కృష్ణ, రామాచారి, మంతోజు పవన్ పాల్గొన్నారు.

327 యూనియన్‌లో చేరికలు



మాట్లాడుతున్న మజీద్

పాల్వంచ: ఐఎన్‌టీయూసీ అనుబంధ విద్యుత్ కార్మిక సంఘం (327)లోకి పలువురు కార్మిక సంఘం నేతలు చేరారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెన్‌కో రాష్ట్ర కార్యదర్శి ఎంఏ.మజీద్ ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన 50 మంది నాయకులు, కార్మికులు చేరారు. వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో 7వ దశ అధ్యక్ష కార్యదర్శులు భిక్షపతి, లక్ష్మణ్, సత్యం, బాబుమియా, షఫీ, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గూడ్స్ షెడ్ ఏర్పాటు చేయండి

ఇల్లెందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాపారపరంగా అభివృద్ధి చెందాలంటే గూడ్స్ షెడ్ (రైల్వే ర్యాక్ పాయింట్) అవసరం ఉందని, కేంద్ర రైల్వేశాఖ అధికారులతో చర్చించి బూర్గంపాడు వద్ద గూడ్స్ రైల్వే ర్యాక్ పాయింట్ ఏర్పాటు చేయించాలని ఇల్లెందు బీజేపీ నాయకుడు నాళ్ల సోమసుందర్ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి గూడ్స్ పాయింట్‌పై చర్చించారు.

ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల హైస్కూల్‌లో కొత్తగూడెం వి–కేర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి –లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్లు మహమ్మద్ పాషా, కె.రాజేష్, విజయశ్రీ, సీహెచ్ రాజేష్, వాణి, సాగరిక, రాము, నిర్వాహకులు ఎస్‌డీ రహిముద్దీన్, గుత్తా నవీన్, ఎస్కే సిలార్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ట్రాఫిక్

- నిబంధనలు పాటించని వాహనదారులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న స్థానికులు



సుజాతనగర్‌లో అడ్డదిడ్డంగా వాహనాల రాకపోకలు

సుజాతనగర్: అసలే ఇరుకు రోడ్లు... ఆపై ఇష్టానుసారంగా రోడ్లపైనే వాహనాల పార్కింగ్... ఎక్కడపడితే అక్కడ వాహనాల పార్కింగ్‌తో మండల కేంద్రం తరుచు ట్రాఫిక్ సుడిగుండంలో చిక్కుకుంటోంది. సుజాతనగర్‌లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అడ్డదిడ్డంగా ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లే ప్రధాన కూడలి కావడంతో బస్సులు, ఆటోలు, వాహనాలు ఇక్కడే ఆగుతుంటాయి. దీంతో కూడలి దాటి లోపలికి వెళ్లాలంటే వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు అన్నిరకాల వాహనాలను ఇక్కడే పార్కింగ్ చేస్తుండంతో బస్సులకు అంతరాయం ఏర్పడుతోంది. సెంటర్‌లో ఆగిన బస్సు కదలడానికి స్టార్ట్ చేసి కొద్దిసేపు హారన్ మోగిస్తే గానీ వాహనాలు పక్కకు తీసే పరిస్థితి లేదు. ఇక రెండువైపులా దుకాణాల ఎదురుగానే ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో రహదారిని ఆక్రమించేస్తున్నాయి. ముఖ్యంగా ఏపీజీవీబీ బ్యాంకు వరకు ఉన్న రహదారితో పాటు, ప్రధాన రహదారికి రెండు వైపులా నిలిపి ఉంచుతున్న ప్రైవేటు వాహనాలు మరింత ఇబ్బందిని తెచ్చిపెడుతున్నాయి. వాహనాల రద్దీతో రోడ్డు దాటేందుకు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ద్విచక్రవాహనం బయటకు వెళ్లాలంటే తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. మండల కేంద్రంలో వివిధ రకాల వ్యాపారాలు పెద్ద మొత్తంలో జరుగుతుంటాయి. అందుకు అనుగుణంగా రోడ్లు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై అడ్డదిడ్డంగా ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలను నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దుకాణాల ఎదురుగా వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. పెరుగుతున్న జనాభా, వాహనాలు, వ్యాపారాలకు అనుగుణంగా అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టకపోవడంతో సమస్య మరింత జఠిలంగా మారుతోంది.

పోలీసులు దృష్టి సారించాలి...

మండల కేంద్రం సుజాతనగర్‌లోని ట్రాఫిక్ సమస్యలను పోలీసు అధికారులు పరిష్కరించాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం కఠినంగా వ్యవహరించడంతో పాటు, అడ్డదిడ్డంగా నిలుపుతున్న వాహనాలపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కరించాలి...



సుజాతనగర్‌లో ప్రతీరోజు సాయంత్రం వచ్చిపోయే వాహనాలతో విపరీతమైన ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే వాహనదారులకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేస్తే ఈ ఇబ్బంది ఉండదు.

– ఉడుగుల శ్రీకాంత్, వేపలగడ్డ

ప్రతీరోజు ఇబ్బందే..



ప్రతీరోజు సాయంత్రం వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఎక్కువగా మండల కేంద్రానికి వచ్చిపోతుంటారు. దాదాపు అందరూ ఆ సమయంలోనే రావడంతో సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్ సమస్యపై అధికారులు పరిష్కారం చూపాలి.

– గద్దం పూర్ణచందర్‌రావు, సుజాతనగర్

‘ఐటీడీఏ టీచర్ల’ సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న హరిలాల్ నాయక్

ఇల్లెందు: గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, కన్వర్టర్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో ఇద్దరు టీచర్లు ఉండేలా చూడాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లెందులోని పెన్షనర్ భవన్‌లో జరిగిన టీపీటీఎఫ్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు బీఈడీ విద్యను అభ్యసించేందుకు ఎన్‌ఓసీలను వెంటనే ఇవ్వాలని, సీఆర్టీలను రెగ్యులర్ చేయాలని కోరారు. సీఆర్టీలకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కోరారు. జీఓ 40 ప్రకారం ప్రధానోపాధ్యాయుల అధికారాలలో ఐటీడీఏ అధికారులు జోక్యం చేసుకోవద్దన్నారు. ఐటీడీఏ పరిధిలోని ప్రాథమిక, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఒకే విధమైన నియమ నిబంధనలు పాటించేట్లు చూడాలని కోరారు. ఏసీఆర్పీలు వారి జాబ్ చార్ట్ ప్రకారం పని చేసేలా శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచాలని, డార్మెటరీల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న వేతనాలు, మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.సమ్మయ్య, టి.ఇమ్మానియేల్, జిల్లా కౌన్సిలర్ డి.వెంకట్రాం, సీహెచ్ రమేష్, మండల కమిటీ సభ్యులు సర్వేశ్వరరావు, రాజారత్నం, సరిత, చంద్రకళ, రాములు, చంద్రయ్య, బుల్లాబ్బాయి, దేవేందర్ పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



మంజూరు పత్రాలు చూపుతున్న లబ్ధిదారులు

ఇల్లెందురూరల్: ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కేటాయించిన భూమి తమదంటూ కొందరు ఆక్రమణకు యత్నిస్తున్నారని, వారి నుంచి తమకు న్యాయం చేయాలని మండలంలోని చల్లసముద్రం గ్రామపంచాయతీ వేములవాడ గ్రామ డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులు వేడుకుంటున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమకు 2018లో అధికారులు ఇళ్లు కేటాయించి గృహ ప్రవేశం చేయించారని చెప్పారు. నాటి నుంచి ఆ ఇళ్ల ముందు భాగంలో ఉన్న ఖాళీ స్థలాన్ని కొందరు పెద్దలు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని వాపోయారు. గతంలో ఇదే విషయమై తాము పోలీసులను ఆశ్రయించడంతో ఆ ప్రయత్నాలు నిలిచిపోయాయని గుర్తుచేశారు. కానీ నేడు మళ్లీ ఆక్రమణకు యత్నిస్తున్నారని చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

నవోదయ మోడల్ టెస్ట్‌కు స్పందన

జూలూరుపాడు: స్థానిక సాయి ఎక్సలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి నవోదయ మోడల్ టెస్ట్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్‌పై నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించారు. పరీక్ష పేపర్లను రిటైర్డ్ హెచ్‌ఎం డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. వివిధ పాఠశాలల నుంచి సుమారు 100 మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ ఏడాది జరగబోయే నవోదయ మెయిన్ పరీక్షపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ మోడల్ టెస్టు నిర్వహించినట్లు సాయి ఎక్సలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారదేవి, హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

22న ‘చలో హైదరాబాద్’



మాట్లాడుతున్న రాజేష్‌నాయక్

కొత్తగూడెంటౌన్: ఈ నెల 22న హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన ఎస్టీ సంఘాల ఐక్య వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా వైద్య అధికారిణి ఖమ్మం జిల్లాకు చెందిన లెప్రసీ ప్రోగ్రాం అధికారిణి జిల్లాకు వర్క్ అర్డర్‌పై నియమించబడిందని, జిల్లాలో సీనియర్ అధికారులు ఉన్నప్పటికీ అగ్రవర్ణ కులానికి చెందినవారు కావడంతో, మంత్రి అండదండలతో సిఫారసు చేయించుకుని గత రాష్ట్ర హెల్త్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ ద్వారా జిల్లా వైద్యశాఖ అధికారిణిగా నియామకం జరిగిందని ఆరోపించారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ కేంద్రాలకు రంగులు వేసేందుకు టెండర్లు లేకుండా సొంతవారికి కట్టబెట్టి నిధులు దోచుకున్నారని విమర్శించారు. గిరిజన ప్రాంతమైన ఈ జిల్లాలో గిరిజన హక్కులను కాలరాస్తూ, గిరిజనులకు చెందాల్సిన లబ్ధిని పక్కదారి పట్టిస్తున్నారని, అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఈ అధికారిణిపై జిల్లాలో ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అవినీతి ఆరోపణలపై విచారణ చేయాలని కోరుతూ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మోహన్‌నాయక్, కుశ, రాందాస్‌నాయక్, వస్తం నాయక్, కుమార్ నాయక్, నగేష్ నాయక్, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ‘ఉపాధి’తనిఖీ

ఇల్లెందురూరల్: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ మండల మహాసభ సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బాలరాజు తెలిపారు. 2022 జనవరి 1వ తేదీ నుంచి 2023 మార్చి 31 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించి తనిఖీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి చేపట్టిన పనులను, చెల్లింపులను పరిశీలిస్తారని చెప్పారు. ఆయా పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను మండల మహాసభలో గ్రామపంచాయతీల వారీగా వివరించనున్నట్లు తెలిపారు. మండలంలోని స్త్రీశక్తి భవన్‌లో నిర్వహించే మండల మహాసభకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు విధిగా హాజరు కావాలని కోరారు.

వేతనాల కోసం కార్మికుల ఆందోళన



మాట్లాడుతున్న నబీ

ఇల్లెందు: మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు లేక అల్లాడుతున్నారని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎస్‌ఏ నబీ అన్నారు. ఆదివారం ఇల్లెందులో జరిగిన సీఐటీయూ సమావేశం జరిగింది. మాట్లాడుతూ... వేతనాలు లేక కార్మికులు అల్లాడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు దశలవారీ ఆందోళన చేపడతామన్నారు. 15 నెలలుగా కార్మికుల పీఎఫ్ జమ చేయటం లేదని, అదే డబ్బులను వేతనాల రూపంలో చెల్లిస్తున్నారని తెలిపారు. కృష్ణ, శంకర్, వేణు, రాజేశ్వరి, చంద్రకళ, మహబూబ్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

పాల్వంచరూరల్: మండల పరిధి కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన శివరామకృష్ణప్రసాద్, విజయలక్ష్మి దంపతులు రూ.10,116, పాల్వంచ మండలం కేశవాపురం గ్రామానికి చెందిన మల్లెంపాటి కోటేశ్వరరావు, ఉషారాణి దంపతులు రూ.5116 అందజేసినట్లు ఆలయ ఈఓ ఎస్.రజనీకుమారి ఆదివారం తెలిపారు. విరాళాలు అందజేసిన భక్తులకు అమ్మవారి శేష వస్త్ర ప్రసాదాలను అందజేశారు.

‘ప్రజాపాలన’ డేటా ఎంట్రీ

జూలూరుపాడు: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగియడంతో డేటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతోంది. మహాలక్ష్మి, చేయూత, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లకు 11,852 దరఖాస్తులు వచ్చాయి. స్థానిక తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తుల డేటా ప్రాసెసింగ్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శారద, ఎంపీఓ తులసిరామ్ పర్యవేక్షణలో డేటా ఎంట్రీ జరుగుతోంది. దరఖాస్తుకు జత చేసిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు వివరాల ఆధారంగా ఏ స్కీమ్‌కు ఎవరు అర్హులో నిర్ణయించేలా ఆ దరఖాస్తులంటినీ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లోకి అప్‌లోడ్ చేయడానికి డేటా ప్రాసెసింగ్ జరుగుతోందని అధికారులు తెలిపారు.

విద్యుత్ కార్మికుల సంక్షేమమే ధ్యేయం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సంక్షేమమే తన ధ్యేయం అని, అందుకు తాను శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం స్థానిక తెలంగాణా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) ఆధ్వర్యంలో కూనంనేనికి సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావు మాట్లాడుతూ... కేటీపీఎస్ ఓఅండ్ఎం స్థానంలో 8వ దశ నిర్మాణం చేపట్టాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, రెండోసారి కారుణ్య నియామకాలు వర్తింపజేయాలని, ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ... విద్యుత్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, ఉన్నతాదికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ఎస్.శ్రీనివాసాచారి, సత్యరాజ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్.సయ్యద్, ఎస్.నాగభూషణం, ఎం.శివరాం, వెంపటి అనిల్, కోటేశ్వరరావు, అనిల్‌కుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మైనార్టీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బెరాక చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మాట్లాడుతూ.. క్రిస్టియన్ మైనార్టీలు సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేస్తుండటం అభినందనీయం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని, నిధుల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తన గెలుపుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఐజాక్, మోజెష్‌చారి, నాగేశ్వరరావు, సుగుణరావు, ప్రసాదరావు, స్వామి దాస్, జాకబ్ పాల్గొన్నారు.

శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయండి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

జూలూరుపాడు: స్థానిక ఉప మార్కెట్ యార్డును శాశ్వత వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జూలూరుపాడులో అఖిలపక్ష నాయకుల సమావేశం జరిగింది. మాట్లాడుతూ.. ప్రస్తుత ఉప మార్కెట్ యార్డును ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి విడగొట్టి శాశ్వత వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఉప మార్కెట్ యార్డులో మౌలిక వసతులు లేక రైతులు, హమాలీలు అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో యార్డు నిర్మించి, అభివృద్ధి పరచాలని విన్నవించారు. శాశ్వత మార్కెట్ ఏర్పాటుకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషి చేయాలని నాయకులు కోరారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, బానోత్ ధర్మా, యాసా నరేష్, వల్లోజి రమేష్, వడ్డే వెంకటనారాయణ, వై.గోపాల్‌రావు, హమాలీ మేస్త్రీలు పాల్గొన్నారు.

మద్యం సిండికేట్‌పై పెదవి విప్పాలి..



మాట్లాడుతున్న కామేష్

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గంలో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా వ్యాపారం చేస్తున్నారని దీనికి ఎమ్మెల్యే వైఖరి ఏంటో తెలపాలని బీఎస్పీ నాయకుడు యర్రా కామేష్ ప్రశ్నించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో మద్యం సిండికేట్ విచ్చలవిడిగా నడుస్తోందని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారని, మామూళ్లకు అలవాటు పడిన అధికారులు ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని కొత్తగూడెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అధికారం అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడ్డారని, ఆ భూకబ్జాలకు వ్యతిరేకంగా ఒక్క బీఎస్పీ మాత్రమే పోరాటం చేస్తోందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాలన్నారు. పాల్వంచ మున్సిపాలిటీకి ఎందుకు ఎన్నికలు నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయి, చెనిగారపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వైటీపీఎస్ నుంచి కేటీపీఎస్‌కు పంపించండి



భట్టి విక్రమార్కకు సమస్యలు వివరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

పాల్వంచ: నల్గొండ దామరచర్ల వైటీపీఎస్‌లో ఉన్న 148 మంది ఫోర్‌మెన్‌లను కేటీపీఎస్ ఓఅండ్ఎం, 5, 6 దశలకు బదిలీ చేయాలని 1104 యూనియన్ నాయకులు కటుకూరి రవి, ఎస్సీ, ఎస్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ తిప్పారపు రమేశ్ అన్నారు. ఆదివారం మధిర క్యాంప్ ఆఫీస్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డిప్యూటేషన్ మీద ట్రాన్స్‌కో వెళ్లిన వారిని వైటీపీఎస్‌కు పంపించారని, కానీ కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో అనేక ఖాళీలు ఉన్న దృష్ట్యా తమకు బదిలీ చేయాలని కోరారు. కార్యక్రమంలో బోడ రాంబాబు, చంద్రసేన, శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఏఐటీయూసీ (హెచ్64) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రావుల మురళి, దుగ్గిరాల సుధాకర్ కలిసి ఈపీఎఫ్‌ను జీపీఎఫ్‌గా మార్చాలని, కారుణ్య నియామకాల జీఓ 6ను రద్దు చేయాలని డిప్యూటీ సీఎంను కలిసి కోరారు. కార్యక్రమంలో పరశురాములు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



కొత్వాలకు వినతిపత్రం అందిస్తున్న ఆటో డ్రైవర్లు

పాల్వంచ: మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని శ్రీశ్రీనివాస ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నూరి రాము, మంద మురళి అన్నారు. ఆదివారం యూనియన్ ఆధ్వర్యంలో దమ్మపేట సెంటర్ నుంచి పాత పాల్వంచలోని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఇంటి వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. కొత్వాలకు వినతిపత్రం అందించారు. మాట్లాడుతూ.. ఆటోలకు గిరాకీ ఉండటం లేదని, ఆటోనే జీవనాధారంగా బతుకుతున్న తమకో దారి చూపాలని వపోయారు. స్పందించిన కొత్వాల... సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో భాస్కర్‌రావు, గండూరి శ్రీనివాసరావు, జానీ, అనిల్, గిరి, మున్నా, విజయ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దర్గా ఉర్సు వేడుకలు



బేతంపూడి దర్గా

టేకులపల్లి: బేతంపూడిలోని దర్గా ఉర్సు వేడుకలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఉర్సు వేడుకల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా భక్తులు తరలివచ్చి మూడు రోజుల పాటు ఇక్కడే బస చేస్తుంటారు. సోమవారం రాత్రి 8 గంటలకు కొత్తగూడెంలోని సూపర్‌బజార్‌కు చెందిన సి.మాలిక్ నివాసం నుంచి పవిత్రమైన గంధాన్ని ఊరేగింపుగా తీసుకుని వస్తారు. ఆ గంధాన్ని దర్గాలో సమర్పించడంతో ఉర్సు ప్రారంభం అవుతుంది. వేడుకల్లో అన్నదానం తరువాత ఢిల్లీకి చెందిన ప్రముఖ కళాకారుడు నుస్రత్ అలీ జహంకార్ చేత ఖవ్వాలి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం సుమారు పది వేలకు పైగా భక్తులు ఈ వేడులకు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎన్. శేషయ్య - 99121 99148